


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 10 ఆగష్టు 2025

పేజీలు 8


# చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

-మాధవరంలో సమస్యలు పరిస్కరిస్తాం -కూటమి అభ్యర్థిని గెలిపించండి

-అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం -కూటమి ప్రచారానికి నేతన్నల మద్దతు

- రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి

2 లో








# టెక్నిక్కా? టెక్నాలజీలో వీకా?

**(చెరువులోనే యూనివర్సిటీ (పార్ట్ -2))**

- యూజీసీకి చేత్తో గీసిన లొకేషన్ స్కెచ్ పంపిన "అన్నమాచార్య"

- దోచి పెట్టిన దాన్ని దాచిపెట్టే టెక్నిక్కా?

- తన ప్రతిష్టను దెబ్బ తీసే టెక్నాలజీ వీకా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమాచార్య ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (ఏఐటీఎస్) తాజాగా అన్నమాచార్య ప్రైవేటు యూనివర్సిటీగా గుర్తింపు పొందడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC)కి సమర్పించిన ప్రతిపాదనలో కీలకమైన లొకేషన్ స్కెచ్‌ను చేత్తో గీసి పంపింది. దీంతో విద్యా రంగంలో ఇప్పటివరకు ఉన్న ప్రతిష్ట వాళ్ల చేతిలో కబ్జాకు గురైన తాళ్లపాక చెరువులోనే కలిసి పోయినట్లయింది.

**యూజీసీ నిబంధనల ఉల్లంఘున**

యూజీసీ రెగ్యులేషన్స్-2018 ప్రకారం భూమి వివరాలు జియో-ట్యాగ్ చేయబడిన శాటిలైట్ మ్యాప్ రూపంలో సమర్పించాలి. అలా కాకుండా చేత్తో గీసిన స్కెచ్ సమర్పించడం నిబంధనలకు విరుద్ధం. ఇది సాంకేతిక లోపం కాకుండా, కీలక వివరాలను దాచిపెట్టే ప్రయత్నంగా పరిగణించబడే అవకాశం ఉంది. ఈ స్కెచ్‌లో సర్వే నెంబర్లు, విస్తీర్ణం వంటి ప్రాథమిక వివరాలు ఉన్నప్పటికీ, పక్కనే ఉన్న తాళ్లపాక చెరువు గురించి గానీ, ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు గురించి గానీ ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు. చెరువు చూపిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986, జాతీయ హరిత ట్రిబ్యునల్ నియమాల ప్రకారం భవనాలు చెరువు పరిధిలోకి వస్తాయి. ఇది రికార్డు అయిపోతే నిర్మాణాలపై స్టే వచ్చే ప్రమాదం ఉండడంతో చెరువు వివరాలు మాయ చేశారన్న అనుమానం బలపడుతోంది. రోడ్డు విషయానికొస్తే అది చెరువులోనే ఉందని ఇప్పటికే రుజువై పోయింది కాబట్టి దాని ప్రస్తావన కూడా చూపలేదు.




**ఉద్దేశపూర్వక మాయ**

ఏఐటీఎస్(అన్నమాచార్య యూనివర్సిటీ) తన వెబ్‌సైట్, బ్రోచర్స్‌లో అత్యాధునిక ల్యాబొరేటరీలు, ఏఐ ఆధారిత లెర్నింగ్ సిస్టమ్స్ గురించి గొప్పగా చెప్పుకొంటోంది. అలాంటి సంస్థ భూమి మ్యాప్ మాత్రం చేత్తో గీయడం ముఖ్యమైన విషయాన్ని దాచిపెట్టే టెక్నిక్కు మాత్రమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి కూడా పార్ట్ -1 స్టోరీలో చెప్పిన చట్టాలు, శిక్షలే వర్తిస్తాయి.

**చెరువు రక్షణే కాదు విద్యార్థుల రక్షణ కూడా!**

చెరువులో నిర్మాణాలు వర్షాకాలంలోనూ, స్వల్ప భూకంప సమయాల్లోనూ కూలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చెరువు నిండినప్పుడు నీటి ఊట ఆ భవనాల్లోకి వస్తుంది. ఇటీవల చెరువు నిండా నీళ్లు పెట్టినప్పుడు కూడా ఆ భవనాల్లోకి ఊటెక్కిందని, ఆ నీళ్లను ఎప్పటికప్పుడు తోడేసుకుంటూ వచ్చారని స్థానికులు చెబుతున్నారు. ఆ భవనాలు హాస్టళ్లవనే సమాచారం ఉంది. ఇదే గనుక నిజమైతే భవిష్యత్తులో విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉన్నట్టేనని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అత్యాధునిక విద్య, సాంకేతికత గురించి మాట్లాడే సంస్థలు ప్రభుత్వానికి సమర్పించే నివేదికల్లో ఇలాంటి పాత, లోపభూయిష్ట పద్ధతులు అనుసరించడం విచారకరం. ఇది విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. యూజీసీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని, నిజానిజాలు బహిర్గతం చేయాలి. లేకపోతే ఇది విద్యా వ్యవస్థలో పారదర్శకతను పూర్తిగా కుంగదీస్తుంది.

# ఒంటిమిట్ట అభివృద్ధి ప్రజల చేతుల్లోనే..

-మీ ఓటు మీ అభివృద్ధికి బాట

-సీతాపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట అభివృద్ధి ప్రజల చేతుల్లోనే ఉందని,మీ అభివృద్ధి కి మీరు వేసే ఓటు బాటలు వేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాచగుడిపల్లి గ్రామపంచాయతీ సీతాపురం లో సీతాపురంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి సీతాపురం ప్రజలు ఘన స్వాగతం పలికి వారికి దుశ్యాలువా కప్పి సన్మానించడం జరిగినది. అనంతరం చమర్తి ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు పథకాల గురించి వివరించారు. ఒంటిమిట్ట మండలంలో 12వ తేదీన జరగబోయే జెడ్పిటిసి ఎన్నికలలో కూటమి ప్రభు తరఫున పోటీ చేస్తున్న ముద్దుకృష్ణారెడ్డిని ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పిడుగుపాటుకు 42 గొర్రెల మృతి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కొటాల గ్రామం బోనసువారి పల్లికి చెందిన రమేష్ ఇంటి ఆవరణంలో ఉన్న42 గొర్రెలు పిడుగుపాటుకు మృతి,గొర్రెలను మంద ప్రాంగణంలో శనివారం తెల్లవారుజామున గాలివాన బీభత్సంతో మృత్యువాత పడ్డ గొర్రెలు, సుమారు రూ.5 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితులు రమేష్, రెడ్డమ్మ వాపోయారు. ఒక్కసారిగా 42 గొర్రెలు మృతి చెందడంతో తన కుటుంబం రోడ్డున పడిపోయిందని ఇకపై కుటుంబ జీవనం ఎలా సాగించాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తరపున రైతు రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి లోని మార్కెట్ యార్డు వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ లో భోజనం చేయడానికి వచ్చిన వారిని భోజనం బాగుందా లేదా సౌకర్యాలు ఎలా ఉన్నాయి పరిశుభ్రత ఎలా ఉంది వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్న క్యాంటీన్ లోనే భోజనం చేశారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం వేడుకలు

### -అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రావణమాసం 3వ శనివారం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 3వ శనివారం వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శనివారం నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ బాబుని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబుకి ఆలయ కమిటీ వాకా అన్నయ్య ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.





# ముద్దు కృష్ణరెడ్డి గెలుపు తథ్యం

**సంబేపల్లి మేజర్ న్యూస్ :**రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం తథ్యం అని రాజంపేట తెలుగు యువత అధ్యక్షులు తోపురెడ్డి నవీన్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వక కార్యదర్శి పొత్తూరి అశోక్ చౌదరి పేర్కొన్నారు . ఉప ఎన్నికలలో భాగంగా శనివారం జడ్పిటిసి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి తో కలిసి పేరూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి, అశోక్ చౌదరి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు ప్రజలకు సేవ చేసే మనసున్న వ్యక్తి ముద్దుకృష్ణ రెడ్డిని గెలిపించాల న్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో జరిగినటువంటి అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు . రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానం గురించి ఆలోచించి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రతి ఒక్కటే నెరవేరుస్తున్నారన్నారు.



ప్రచారంలో యువత టిడిపి నాయకులు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే ఒంటిమిట్ట మండలం తో పాటు రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో యువత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** చేనేతలు అంటే కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ,ప్రేమ అని,అలాంటి నేతన్నలు ఉండే మాధవరంలో ఉన్న సమస్యలు పరిష్కరించడం మా బాధ్యత అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమూర్తి అనురాధ, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి తెలియజేశారు.శనివారం జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు మాధవరం లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేతలు పెద్ద ఎత్తున హాజరై నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవరం ప్రజలు పలు సమస్యలను తీసుకొచ్చారు.తమకు బస్ షెల్టర్ కావాలని,దేవాలయం నిర్మాణానికి సహకారం చెయ్యాలని,ఆక్రమిత భూములను విడిపించి ప్రజలకు అందించాలని,చేనేతలకు ప్రభుత్వం నుండి మద్దతు కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు దేవాలయం విషయం దేవదాయ శాఖ మంత్రితో అక్కడికక్కడే మాట్లాడి నిర్మాణానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రకటించారు. అలాగే మంత్రి మండిపల్లి శాఖ అయినా బస్ షెల్టర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే చేనేతల అంశంలో నారా లోకేష్ గారు ప్రత్యేకంగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అక్రమార్కులు, అవినీతిపరులకు ఓటు వేస్తే దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయరని, ఇన్నాళ్లు వైకాపా నాయకులు దోచుకున్నారో లేక అభివృద్ధి చేశారో ప్రజలు చూశారని, కూటమి అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండల అభివృద్ధితోపాటు అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని తాము సిద్దంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.









## రైల్వేకోడూరుకి 11న పౌరసరఫరాల శాఖామంత్రి రాక



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి,జనసేన సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్ రైల్వే కోడూరుకు వస్తున్నట్లు జనసేన నాయకులు పిసిఎన్ బ్రదర్స్ తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాదెండ్ల మనోహర్ పాల్గొంటారని వారు తెలిపారు. మొదటగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించామని అని వార్య కారణాల వలన ఆయన తరపున పౌర శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ రానున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ఐదు మండలాల పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమం రాజు కన్వెన్షన్ హాలు నందు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## ములకలచెరువు సీఐగా సి.వెంకటేశులు బాధ్యతలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు సీఐగా సి. వెంకటేశులు శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న సీఐ లక్ష్మన్న బదిలీపై కలకడ వెళ్లడంతో ఆ స్థానంలో తిరుపతి జిల్లాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై సీఐ వెంకటేశులు ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని రాజకీయ నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు.పార్టీలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.మట్కా,గుట్కా, పేకాట,కర్ణాటక మద్యం అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు.బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్సైలు నరసింహుడు, హరిహర ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతించారు.కార్యక్రమంలో సిబ్బంది,హెడ్ కానిస్టేబుల్ లు ,నరసింహులు, రమణ,విజయ్ కుమార్,కానిస్టేబుల్‌లు నరసింహులు,నాగిన్, మహేష్,చిరంజీవి, ఖదీర్,అజిత్, హరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యుత్ ఏఈ భార్య మృతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లోని సూర్యా నగర్ లో నివాసం ఉంటున్న ముక్కడి చిన్న రెడ్డమ్మ శనివారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని స్థానికులు తెలిపారు.ఆమె భర్త వివరాల మేరకు విద్యుత్ శాఖ లో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు.ఆమె గత కొంతకాలంగా కొన్ని విషయాలతో బాధపడుతూ ఉండేదని వాటి కారణంగా కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మండలంలోని విద్యుత్ శాఖలో రూరల్ ఏఈగా పనిచేస్తున్న అధికారి భార్య అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిసింది. అయితే ఈమె మృతి పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ద్వారా తెలిసింది. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈమె మృతి చెందిందా లేక హత్య చేశారా అన్న కోణంలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మృతురాలు ఏ విధంగా మృతి చెందిందో అర్థం కాని స్థితిలో బంధువులు ఆరా తీస్తున్నారని తెలిసింది.



## గెవి తిమ్మరాయ మోరు కొండ వద్ద వైభవంగా శ్రావణ శనివారం

### - వల్లాల కుటుంబీకులచే భక్తులకు అన్నప్రసాద వితరణ

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని రామసముద్రం మండలం,దిన్నిపల్లె సమీపంలోని గెవి తిమ్మరాయ మోరు వద్ద శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.ఆలయం వద్ద ప్రధాన అర్చకులు స్వామి దర్శనం కల్పించి భక్తులను జీవించారు.ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత,డాక్టర్ శోభారాజు,వల్లాల వాలీరాజు వంశీయులు శ్రీవీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరమంగమ్మ వంశీయులు అనంతపురం జిల్లా రామగిరి సీఐ వి.శ్రీధర్,పాత్రికేయులు వేణుగోపాల్ రాజు,విశ్వనాథరాజు ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.శ్రావణమాసం 3వ శనివారం,4వ శనివారం అమ్మవారి ఆలయానికి ఇరువురు వంశీయులు,ఆడబిడ్డలు ఉదయం వచ్చి తలిగన్నం (పొంగల్) నైవేద్యం సమర్పించారు.అమ్మవారికి నూతన వస్త్రాలు,వడిబాలు కట్టి ప్రసాదాలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.వీరమంగమ్మ పేరున భక్తులకు ఇరువురు కుటుంబ సభ్యులచే అన్నదానం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టార్,అనిల్ స్వామి ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు,అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి మాజీ అధ్యక్షులు



కృష్ణంరాజు,ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి,కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వల్లాల జ్యోతి,వల్లాల లావణ్య,సుధారాణి,ఆవని విజయ్ కుమార్ రాజు,లక్ష్మీ భార్గవి,కృష్ణ,మంజునాథ్,రాజేశ్వరి,గోవిందు,లలిత,హర్షిత,వల్లాల దర్శన్,వల్లాల ప్రత్యూష్ రాజు,వల్లాల యస్వంత్ రాజు,వల్లాల శ్రేష్ఠ,రెడ్డి శేఖర్ రాజు,రమ్య,దొడ్డిపల్లి ఆనంద,గెవన్న,చెంబకూరు చంద్ర,గట్టు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె పట్టణంలో సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు

### - జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు పిలుపు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రెండో మహాసభలు మదనపల్లి పట్టణంలో జరుగుతున్నాయని,నేటి నుండి మూడు రోజులుపాటు మదనపల్లి పట్టణంలో సిపిఐ మహాసభలు ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి,ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, శివారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.ఈ మహాసభలు ఆదివారం ప్రారంభమవుతాయని, మధ్యాహ్నం మిషన్ కాంపౌండ్ నుండి రెండు గంటలకు ప్రదర్శన ప్రారంభమై,బెంగళూరు బస్టాండు మీదుగా బిసెంట్ సర్కిల్,శ్రీకృష్ణ థియేటర్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం శ్రీకృష్ణ థియేటర్ ఎదుట రోడ్డుపైన బహిరంగ సభ నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు. సోమవారం నుండి రెండు రోజులపాటు శేషసాయి కళ్యాణ మండపం నందు ప్రతినిధుల మహాసభలో నిర్వహించుకోవడం జరుగుతుం దన్నారు.ఈ మహాసభలలో భవిష్యత్ రాజకీయాలపై చర్చిస్తామని,భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.కావున నేడు జరగబోయే సిపిఐ అన్నమయ్య జిల్లా రెండో మహాసభలకు కార్మికులు కర్షకులు,రైతులు,విద్యార్థి,యువకులు పెద్దఎత్తున పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ,నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి,మాధవలు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** భారతదేశ ప్రధాని ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరు మీద ఒక చెట్టు) అనే గొప్ప కర్యక్రమాన్ని ప్రారంభించారని ప్రజలు విస్తృతంగా మొక్కలు నాటి సంరక్షించాలని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) అన్నమయ్య జిల్లా యూత్ ఆఫీసర్ బి. ప్రదీప్ కుమార్ తెలిపారు. మై భారత్ సహకారంతో గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ ప్రోగ్రాం స్థానిక డాక్టర్ గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక గురుదేవ వశిష్ఠ జూనియర్ కళాశాల నందుమొక్కలు నాటారు.ఈ సందర్భంగా అన్నామయ్య జిల్లా యువ అధికారి బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడుకున్న వారిమవుతామని వివరించారు. ఈ సృష్టిలో మనుషులే కాకుండా సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందకరంగా ఆరోగ్యంగా కొనసాగాలంటే ఖచ్చితంగా స్వచ్ఛమైన గాలి, నీరు ఉండాలని తెలిపారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే ఖచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ఇంటి ఆవరణలో పండ్లమొక్కలు వంటివి పండించడం ద్వారా ఇంటి అవసరాల ఖర్చు తగ్గించడమే కాకుండా పర్యవరణాన్ని కాపాడవచ్చన్నారు. మహిళలు ఉపాధిగా ఇది చేపట్టాలన్నారు.అవసరమైతే ముద్ర రుణాలు, ఎస్.సి., ఎస్.టి. లకు సబ్సిడీ రుణాలు పొంది స్థానికంగా పండే పంటలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి మాట్లాడుతూ పర్యావరణ అసమతుల్యత కారణంగా సమయానికి వర్షాలు పడక పోవడం, ఎండలు అధికం కావడం జరుగుతుందని మొక్కలు నాటి సంరక్షించడమే కాకుండా ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన గురుదేవ వశిష్ఠ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రజన్న రమేష్, శారీరక విద్యా ఉపాధ్యాయుడు శివ కి ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.






# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆదివాసీల సంస్కృతి హక్కుల పరిరక్షణ పై ప్రజలలో అవగాహన కల్పించేందుకే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటున్నా మని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖఆధ్వర్యంలోప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి హక్కుల పరిరక్షణ అనే ఉద్దేశాలను ప్రజలందరూ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించేటప్పుడే ఆదివాసీల హక్కుల కోసం అధికరణ 46 అధికరణ 332 వంటి అధికరణలతో ఆదివాసీలకు హక్కులను కల్పించారన్నారు అదేవిధంగా రాజ్యాంగంలోని షెడ్యూల్ 5, 6 లతో ఆదివాసీలకు స్వయం పరిపాలన దిశగా హక్కులను కల్పించారన్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు సంబంధించిన పథకాలు హక్కులపై తగిన చర్యలు తీసుకుంటున్నామ న్నారు. పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలోని 12 గిరిజన సంక్షేమ పాఠశాలలు గిరిజన సంక్షేమ హాస్టల్లో వసతులు, విద్యపై మండల ప్రత్యేక అధికారులు తాసిల్దారుల దగ్గర నుండి నివేదికలు అందుతున్నాయని సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఆధార్ కార్డు ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ ఇదివరకే అధికారులకు తగిన సూచనలు చేశారని తెలిపారు. ఆదివాసీల పథకాలకు సంబంధించిన సమస్యలు భూములకు సంబంధించిన సమస్యలపై జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల సంస్కృతి మరియు వారి సంప్రదాయాన్ని గుర్తించడానికి 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గుర్తించిందన్నారు. ఆదివాసీలు పర్యావరణ పరిరక్షణకు, సేంద్రీయ వ్యవసాయానికి, అడవుల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర సమరంలో బిర్సా ముండా, కొమరం భీం, వంటి గొప్ప నాయకులు స్వాతంత్ర ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అన్నమయ్య జిల్లాలో గిరిజన హాస్టల్లో బాలల కంటే బాలికలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని గిరిజన పిల్లలందరూ వృద్ధిలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎంతో మంది నాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడారని ఈ సందర్భంగా వారందరినీ గుర్తుంచుకోవాలన్నారు. గిరిజన పిల్లలందరూ చదువుకుంటేనే మంచి భవిష్యత్తు



ఉంటుందని, ప్రభుత్వం ఎన్నో రకాల ఉపాధి కల్పన అవకాశాలు కల్పిస్తుందని, ముద్ర లోన్లు, పీఎం ఈజిపి, తదితరపథకాలను ఉపయోగించుకొని ఉపాధి పొందడమే కాకుండాఉపాధికల్పించాలనిబాలబాలికలకు సూచించారు. ఈ వేడుకలలో డిఆర్ఓ మధుసూదనరావు, జిల్లా గిరిజనసంక్షేమశాఖ అధికారి తేజస్విని మరియు సిబ్బంది, రైల్వేకోడూరు జడ్పిటిసి రత్నమ్మ, గిరిజన నాయకులు, గిరిజన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో ఘనంగా శ్రావణ శనివారపు పూజలు

### పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం – విశేషంగా పాల్గొన్న మహిళలు, భక్తులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయ చోటిలోని ప్రసిద్ధ సాయిబాబా ఆలయంలో శ్రావణ మాస శనివారాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేకపూజలుఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తుల భక్తి, శ్రద్ధలకు ప్రతి రూపంగా నిలిచింది.వందలాది మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు తెల్లవారు జామునేఆలయప్రాంగణానికి చేరుకుని పూజ కార్యక్రమాల్లో నిమగ్నమ య్యారు. సత్య నారాయణ స్వామి వ్రత సమయంలో పూజారులు మంత్రోచ్చారణలతో, హారతు లతో ఆలయ వాతావరణాన్ని గర్వించదగ్గ ఆధ్యాత్మికతతో నింపారు.సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు పాల్గొని తమ కుటుంబ శ్రేయస్సు కోసంనైవేద్యాలను సమర్పించారు. సాయి బాబా నామ స్మరణతో ఆలయం మారుమోగి, ప్రతి హృదయంలోభక్తిభావన వెల్లి విరిసింది.ఈ కార్యక్రమం కేవలం పూజలకే పరిమితం కాకుండా, భక్తుల హృదయాలను తాకే ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేసి, తృప్తికరంగా సేవలందించారు. సాయంత్రంవేళబాబావారికి ప్రత్యేక హారతు లతో నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలకు మరింత నూరుపోశాయి. ఈ వేళ ఆలయ ప్రాంగణం భక్తిసాన్నిధ్యంతో మెరిపించింది.



## చైతన్య స్వచ్ఛంద సంస్థలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,దేవతా నగర్ వద్ద గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆదేశాల మేరకు నిరాధా రణ గురైన పిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ప్రతి బిడ్డ సోదరభావంతో మెలగాలని ఒకరినొకరు సహాయపడుతూ ఆడ పిల్లలు,మగపిల్లలు రక్షణ కల్పిస్తూ నీకు నేను రక్ష నాకు,నువ్వు రక్ష అనే నినాదంతో శనివారం రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ అన్న,చెల్లెలి అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు.ఈ కార్యక్రమం సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఉపాధ్యాయులు సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

## మదనపల్లెకి విచ్చేసిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా

### – ఘనస్వాగతం పలికిన పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలి,మైనార్టీ నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ శనివారం మదనపల్లె పట్టణానికి విచ్చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,ఏపీఎస్ఆర్టిసి ఎంప్లాయస్ యూనియన్ మదనపల్లి 1,2 డిపోల గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్,అన్నమయ్య జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పఠాన్ మహబూబ్ ఖాన్,తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత నాయకులు అయూబ్ బాషా,సయ్యద్ సాబ్,షేక్ హనీఫ్,నారా లోకేష్ యువజన విభాగం నాయకులు సయ్యద్ అఫ్జల్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ద్వారా వెళ్లే హజ్ యాత్రికులకు,మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్కరికి ఆధ్యాత్మిక సహాయం కింద రూ.1 లక్ష రాయితీ అందిస్తోందని పేర్కొన్నారు.అలాగే అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని ప్రకటించారు. ముఖ్యమంత్రిముస్లిం మైనార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే వారికి అన్నివిధాలుగా ప్రాధాన్యం ఇస్తున్నారని వెల్లడించారు.రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ



సోదరులు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి,పార్టీ అభివృద్ధి, మహిళలసంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా అన్నమయ్య జిల్లాలో తంబళ్లపల్లె,మదనపల్లి, పుంగనూరు, పీలేరు,రాయచోటి నియోజకవర్గాలలో ముస్లిం మైనార్టీ ప్రముఖులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి,హజ్ యాత్రికులకు ప్రభుత్వం అన్నివిధాల సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు.నాగూర్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల పవిత్ర హజ్ యాత్రకు 72 లక్షల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ముస్లింలు అన్నిరంగాల్లో రాణించడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

### అకడమిక్ ప్లానే కీలకం ఎ.జి.యం రమణయ్య

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్యవిద్యాసంస్థలవిద్యార్థులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ జాతీయ స్థాయి ఫలితాల్లో అనూహ్య ఫలితాలు సాధించి వివిధ విభాగాల్లో బహుమతుల మోత మ్రోగించారని కడప డివిజన్ ఎ.జి.యండి.రమణయ్యఅన్నారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ లో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోటీ పరీక్షలు ఏవైనప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాల పరంపర కొనసాగుతూనే ఉంటుందని, అందుకు కారణం శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎప్పటికప్పుడు రూపొందిస్తున్న వివిధ అకడమిక్ ప్రోగ్రామ్స్,మైక్రో లెవెల్ టీచింగ్ తో బాటు అంకిత భావంతో పనిచేసే అనుభ వజ్ఞులైన అధ్యాపక బృందం ముఖ్య కారణమని అన్నారు. అనంతరం విజేతలకు ల్యాప్ టాప్ లు, ట్యాబ్ లు నగదు బహుమతులతోబాటుమెడల్స్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకు ముందు ఆర్.ఐ మహబూబ్ బాషా ప్రిన్సిపాల్స్‌తోకలిసి జ్యోతి ప్రజ్వలనచేశారు. ప్రిన్సిపాల్స్ కళాభారతి, శివార్జున రెడ్డి, నరేంద్ర, బివి ప్రసన్నకుమారి, రాధిక,వైఎస్ప్రిన్సిపాల్స్‌జీవానందం, సెలీన, ఎ.ఓ వెంకట్రాజు, రామనాథ్, రవి, ధన, రెడ్డిశేఖర్,డీన్‌లు,అల్లాబక్ష,సురేష్, ప్రసాద్, శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జిలు నాగ ప్రియ, నస్రీన్ బాను,శశికళ, ప్రమీల,రేష్మ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మహిళలు వారి కలలను సాకారం చేసుకోవాలి

**– మిట్స్ యూనివర్శిటీలో అవగాహన కార్యక్రమం – హాజరైన స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి**




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మహిళా ఎంపవర్‌మెంట్ సెల్‌తో కలిసి,నర్చరింగ్ మైండ్స్,ఎంపవరింగ్ ఫ్యూచర్స్ అనే అంశంపై శనివారం అవగాహనకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిసోర్సుపర్సనుగా ప్రముఖ సైకాలజీస్ట్ స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెషనులో ఆమె మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణ, తోటివారి ప్రభావం మరియు మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఆచరణాత్మక వ్యూహాలతో పాటు,భావోద్వేగ శ్రేయస్సు,వ్యక్తిగత పరిశుభ్రత,డిజిటల్ క్రమశిక్షణ మరియు భావోద్వేగ స్థితిస్థాపకతపై విద్యార్థినులకు అవగహన కల్పించారు. నిజ జీవిత ఉదాహరణలతో విద్యార్థులు భావోద్వేగ మేధస్సును అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సంస్థాగత శ్రేయస్సు అనేది విద్యార్థులు,అధ్యాపకులు మరియు సిబ్బంది మధ్య ఉమ్మడి బాధ్యత అని,ఇది ఆరోగ్యకరమైన విద్యా భవిష్యత్తు కోసం పాల్గొనే వారిని సానుభూతి, క్రమశిక్షణ మరియు స్వీయ–అవగాహనతో ఎదగడానికి ప్రేరేపిస్తుంది. నేటి వేగవంతమైన మరియు పోటీ ప్రపంచంలో యువతులను జీవితంలోని సవాళ్లకు సిద్ధం చేయడానికి విద్యా విజయం మాత్రమే సరిపోదని,విద్య యొక్క నిజమైన సారాంశం మనస్సును పెంపొందించుకోవడంలో,భావోద్వేగ మేధస్సు,మానసిక బలం మరియు స్వీయ–అవగాహనను అభివృద్ధి చేయడంలో ఉందన్నారు. అదే సమయంలో ఆత్మవిశ్వాసం,స్థితిస్థాపకత నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్తును శక్తివంతం చేయవచ్చని తెలిపారు. మనస్సులను పెంపొందించడం వల్ల యువతులు మానసికంగా బలంగా,భావోద్వేగపరంగా సమతుల్యంగాసామాజికంగా బాధ్యతాయుతంగా ఉన్నారని నిర్ధారిస్తుందని,భవిష్యత్తును సాధికారపరచడం వలన వారు ధైర్యం,నైపుణ్యాలు మరియు విజయం సాధించాలనే దృఢ సంకల్పంతో ప్రపంచంలోకి అడుగుపెడతారన్నారు. ఇవన్నీ కలిసి,పెద్దకలలు కనడమే కాకుండా ఆ కలలను సాధించే శక్తిని కలిగి ఉన్న మహిళల తరానికి పునాది వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కలికిరి ఆఫ్ గ్రేడ్ సిఐగా అనిల్ కుమార్ బాధ్యతలు



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి ఆఫ్ గ్రేడ్ సిఐగా ఎస్‌అనిల్‌కుమార్‌బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. శనివారండిఐజి,కర్నూల్ కోయా ప్రవీణ్ అన్నమయ్య జిల్లా ఎస్పి వి.విద్యా సాగర్ నాయుడు వారి ఉత్తర్వు మేరకు కలకడ నుంచి బదిలీపైన కలికిరిలో బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా భావిస్తామని,స్థానికనాలుగురోడ్లకూడాలినందు ట్రాఫిక్ సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని,వాహనచోదకులుకచ్చితంగారోడ్డు రవాణానిబంధనలుపాటించాల్సినఅవసరం ఉందని, మండలంలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పీలేరు పట్టణంలో ఘనంగా "ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" వేడుకలు




**పీలేరు,మేజర్ న్యూస్ :** శనివారం ఏ.పి గిరిజన యానాది సేవా సంఘం మరియు ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసి దినోత్సవం" ఘనంగా జరిగింది. ఉదయం స్థానిక బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సమయంలో "జై గిరిజన", "ఆదివాసి ఐక్యం – మా హక్కు, మా బలం", "భూమి మా జీవనం – కాపాడాలి" వంటి నినాదాలతో ఊరంతా మార్మోగించారు. ర్యాలీలో గిరిజనుల సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులచే వేషధారణ రూపంలో ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ"ప్రపంచ ఆదివాసి దినోత్సవం మన గిరిజనుల చరిత్ర, సంప్రదాయాలను గుర్తు చేసే రోజు. మన పూర్వీకులు అడవులు, నదులు, పర్వతాలతో కలిసి జీవించారు. ప్రకృతి పరిరక్షణలో, పర్యావరణ సమతుల్యంలో గిరిజనుల పాత్ర అపారమైనది. కానీ కాలక్రమంలో మన భూములు, వనరులు, జీవనాధారం కోల్పోతున్నాం. ప్రభుత్వం మనకు హామీ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను అమలు చేయాలి. భూ హక్కులు, అటవీ హక్కులు, విద్యా అవకాశాలు, వైద్య సదుపాయాలు ఇవన్నీ బలపరచాలి. యువత చదువులో, ఉపాధిలో ముందుకు రావాలి. మన భాష, సంస్కృతి, పండుగలు కాపాడుకోవాలి. ఈ ఐక్యతే మన బలం. గిరిజనుల అభివృద్ధి కోసం, తరతరాలకు మేలు జరిగేలా మనం కలిసికట్టుగా కృషి చేయాలి."సభలో పలువురు నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థులు కూడా మాట్లాడి గిరిజనుల సమస్యలు, పరిష్కారాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చివరగా సంఘ ప్రతినిధులు ఐక్య పిలుపు నిచ్చి కార్యక్రమాన్ని ముగించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, కార్య నిర్వాహక అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస వర్మ, జిల్లా నాయకుడు కిల్లా విజయ్ కుమార్, యానాది మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సావిత్రమ్మ, గిరిజన నాయకులు క్రాంతి కుమార్, నారాయణమ్మ, టేకుమంద రెడ్డప్ప, చుక్కలపాటి ఆదినారాయణ, కంబాల ఈశ్వరయ్య, మర్రిపాటి లోకేష్, పెద్దబ్బ, కుప్పం రాజేష్, తుపాకుల చంద్రయ్య, గిరిజన గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదీప్, ఏఎన్ఎం అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా జయచంద్ర రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తండా పంచాయతీ బోనాసివారిపల్లెలో శనివారం తెల్లవారుజామున రైతు రమేష్ రెడ్డమ్మ కు చెందిన 42గొర్రెలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి స్థానిక నాయకులు తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దేరంగుల చంద్ర బాధితులను పరామర్శించి బాధితులకు అండగా ఉంటామని చెప్పాలని ఆదేశించారు. అనంతరం సొంత నిధులు రూ. 50వేల చెక్కును బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ ఉత్తం రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, మాజీ జెడ్పీటీసీ రామచంద్ర,గురుమూర్తి,వార్డుసభ్యులు జగదీశ్,సీనియర్ నాయకులు సిద్దమల్ రెడ్డి,గ్రామధ్యక్షులు నరసింహులు,జగదీశ్వర్,వెంకటరమణ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు దుర్మరణం

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలములోని పడమటిక గ్రామం తవటపల్లె సమీపంలో కరెంటు పని చేసి తిరిగి వస్తున్న గా ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు అక్కడే మృతి చెందినట్లు సమాచారం వీరు సూరత్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చి మండలాల్లో కరెంటు పని చేస్తూ ఉండేవారు ట్రాన్స్ఫారాలు కరెంట్ ఫోన్లు వైరింగ్ పనులు చేస్తూ ఉండగా శనివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పడమటి కోన నుండి చిన్నమండెం వైపు వస్తుండగా అదును తప్పి ట్రాక్టర్ చెట్టుకు ఢీకొని ఇంజిన్ బోల్తా పడటంతో అందులో ఉన్నటువంటి వారిలో గోల్యాసింగ్ 23 మాజీ సి సింగ్ మరొక వ్యక్తి ఇరువురు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు ఈ సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ సమాచారాన్ని సేకరించినట్లు స్థానికులు తెలిపారు మరిన్ని సమాచారం తెలియ రావాల్సి ఉంది.





# నేడు జరగబోయే ఏపీ భాజపా అధ్యక్షుడు పర్యటనను జయప్రదం చేయండి

**బి.కొత్తకోట మండల బిజెపి నాయకుడు పసుపులేటి గోపి పిలుపు**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నేడు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎస్ మాధవ్ పర్యటించనున్నారని,ఆయన పర్యటనను దిగ్విజయం చేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణ బిజెపి నాయకులు పసుపులేటి గోపి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి హెూదాలో తొలిసారి అన్నమయ్యజిల్లాకువిచ్చేస్తున్న నేపథ్యంలో ఘనమైన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ఏపీకిఅందిస్తున్నసహకారంపై చర్చించనున్నారు. కావున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన కూడా నేడే కావడంతో అధ్యక్షుడి పర్యటనకు మండలం నుండిఅధికసంఖ్యలోతరలివచ్చిజయప్రదంచేయాలని ఆయన పిలుపునిచ్చారు

## శ్రీ అభీష్ట సిద్ధి మహా గణపతి, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయాలను సందర్శించి మొక్కుబడులు తీర్చుకున్న తనూజ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మల్లెల వీధిలో ఉన్న శ్రీ అభీష్ట సిద్ధి గణపతి దేవస్థానం, నెహ్రూ బజార్ లో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి సందర్శించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అర్చకుల బృందం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సంఘం సభ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శేష వస్త్రాలు అందజేశారు. అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బలసా వేణు గోపాల్, కార్యదర్శి రేవూరి సుధీర్, కోశాధికారి బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి రాజేష్, మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువుకు చెందిన పెయింటర్ వెంకటరమణ భార్య శాంతమ్మ(45) ఆరోగ్యం బాగా లేకపోవడంతో తన కుమారుని వెంట మదనపల్లికి వచ్చి ఆసుపత్రిలో చికిత్సలు పొంది తిరిగి బైకులో ఇంటికి బయలుదేరింది. స్కూటర్ మార్గమధ్యంలోని వేపూరుకోట వద్దకు రాగానే, చీరకొంగు బైక్ వెనుక చక్రంలో చుట్టుకుని పడి తీవ్రంగా గాయపడిన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మండలంలోని కొర్లకుంట పంచాయితీ పెద్ద రెడ్డివారి పల్లె చెందిన నిర్జీ శంకరయ్య 38 అనే వ్యక్తి అప్పుల బాధ తట్టుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. రజిక వృత్తి మరియు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని మృతునికి నలుగురు ఆడపిల్లలు కలరని వారిని పోషించడంలోఅప్పులు ఎక్కువ అయ్యాయని, అప్పులను తీర్చుకోలేక గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పురుగుల మందు తాగిన విషయాన్ని కనుగొన్న కుటుంబ సభ్యులు వెంటనే కడపలోని రిమ్స్‌కు తరలించి చికిత్స అందించారాని శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లువారుపేర్కొన్నారు.కుటుంబపెద్దఅయినా శంకర్ మృతి చెందడంతో వారికుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. శంకర్ అయ్యా మృతి చెందడంతోపిల్లలంతాఅనాథలుకావడంజరుగుతుందిఅని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రేపు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

– ఆ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి ప్రచారం – మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మొయిళ్ళ శివ కళ్యాణ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధృవ్ కుమార్ రెడ్డి,డాక్టర్ విజయజ్యోతి, సింగం శివభాస్కర్ రెడ్డిలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.శనివారం పులివెం దుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె,యర్రపల్లె కొత్తపల్లె, యర్రపల్లె, గుట్టకిందపల్లె,తాండా కాలనీలలో ఓటర్లను వారు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసిగా పోటీ చేస్తున్న శివ కళ్యాణ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పు పులివెందుల నియో జకవర్గాన్ని ఎంతోఅభివృద్ధి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పులివెందుల మం డల ప్రజలు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లు పొందారని తెలిపారు.రైతులు,ఉద్యోగస్తులు,మహి ళలు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిముఖ్యమంత్రిగాఉన్నప్పుడు ప్రతి ఒక్క వర్గానికి మేలు జరిగిందని గుర్తుచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిబిడ్డగాపిసిసి అధ్యక్షురాలు వై.యస్‌షర్మిలమ్మను, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని సామర్థ్యన్నిగుర్తించికాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.సింగం రామకృష్ణారెడ్డి వెంట జడ్పిటిసిఅభ్యర్థిశివ కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.వీరికి గ్రామాల్లో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.



## ఏపీని ప్రగతిపథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

– పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు – టీడీపీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల పక్షమని,గత వైసిపి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని తెలుగ ుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికారప్రతినిధిఆర్.జె.వెంకటేష్ అన్నారు. శనివారం మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం, ఎగువ మాచిరెడ్డిగారిపల్లిలో సుపరి పాలన తొలిఅడుగు,ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందని,బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు కూడా జారీ చేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలతో ఏసీ విద్యుత్ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు ఇకపై అ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికిసంక్షేమపథకాలనుప్రజలకు అందించేందుకు సిద్ధంగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు.ఈ కార్యక్రమంలోమండలపార్టీఅధ్యక్షులు మల్లికార్జున, శంకర,చెన్నం రాజశేఖర్, వంశీ,గాజుల వెంకట రమణ, రవి, శివకృష్ణ, యువరాజ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఒంటిమిట్టలో కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థిని గెలిపించండి – మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ప్రచారం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ పూల భాస్కర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ నిర్వహించారు.శనివారం ఒంటిమిట్ట మండలం ఇబ్రహీంపట్నంలో ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూల భాస్కర్ ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణి చేశారు.టిడిపి,వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం సన్నగిల్లిందని,ప్రజలకు స్వేచ్ఛలేకపోగా ప్రశ్నించే వారిని అక్రమ కేసులతో వేధిస్తున్నారని,కేంద్రంలో బీజేపీతో పొత్తుపెట్టుకొని ఓట్లదొంగతనానికి పాల్పడుతూ,ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తూ దేశాన్ని,రాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తున్నారని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.రాష్ట్ర శ్రేయస్సు,రాబోవు తరాల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ గెలుపు ఎంతైనా అవసరం ఉందన్నారు.రైతు సంక్షేమం,కార్మికుల శ్రేయస్సు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పూల భాస్కర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఉప ఎన్నికలలో ఒంటిమిట్ట జడ్పీటీసీ కాంగ్రెస్ అభ్యర్థి పూల భాస్కర్ హస్తం గుర్తు మీద పోటీ చేస్తున్నారని ఓటేసి గెలిపించాలని ప్రతి ఓటరును అభ్యర్థించారు.ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ పేదలు,రైతులు,కార్మికుల పక్షపాతిగా సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్,మాజీ జిల్లా అధ్యక్షుడు అల్లాబకష్,రాష్ట్ర మైనారిటీఉపాధ్యక్షుడుమహబూబ్ బాషా,మదనపల్లె నాయకులు మహమ్మద్ అలీ,పీలేరు మైనారిటీ మండల అధ్యక్షుడు ఇర్ఫాన్,హఫీజుల్లాతోపాటు రాయచోటి,మదనపల్లె,కడప ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమం




**రాజంపేట మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శనివారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కారణాల వల్ల కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ పాదాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు, మహిళలకు కుట్టుమిషన్లు, చిన్న వ్యాపారులకు తోపుడుబండ్లుపంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డీఐజీ కోయ ప్రవీణ్‌కుమార్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లబ్ధిదారులకు పరికరాలను అందజేశారు. ప్రజలకుసేవచేయడం ఎంతో అదృష్టమని సతీష్ వేమన, నీలిమ పేర్కొన్నారు. మై భారత్ యువ అధికారి ప్రదీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, దొడ్డ సీతారామయ్య, తాత గణేష్, చంద్రకానీ నవీన్, షేక్ రషీద్, కోరాడు వికసితఫౌండేషన్ సభ్యురాలు సులం లక్ష్మీదేవి,సుబ్బయ్య, రంజిత్, శ్రీకాంత్, రేవంత్, గురు, చంద్ర బాబు, సురేంద్ర అబ్దుల్ ఖాదర్, సుబ్బనరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపు ఒంటిమిట్ట అభివృద్ధికి మలుపు

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారంలో జనసేన పార్టీ రాయలసీమ జోన్ ఎన్నికల కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట కోదండరామ్ నగర్ మరియు రైల్వేకాలనీ లోని ప్రజలతో మమేకమై కూటమి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఉమ్మడి కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం అయినది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పలుకూరు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు నాయకులు నాగరాజు, వెంకటసుబ్బయ్య, రవి తదితరులు పాల్గొన్నారు...,



## పలు వివాహములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలంలోని బి.కమ్మపల్లి వేమన రాజ కుమార్తె వివాహము రాజంపేట పట్టణంలోని ఎస్.ఆర్ కళ్యాణ మండపం నందు జరిగిన వివాహమునకు హాజరై హరిత - మహేష్ అను నూతన వధూవరులను అదేవిధంగా ఓబులవారిపల్లి మండలంలోని వై కోట గ్రామం వేణుగోపాల స్వామి దేవాలయం నందు జరిగిన వివాహమునకు హాజరై బాలాజీ - జాహ్నవి నూతన వధూవరులను మరియు ఓబులవారిపల్లి మండలంలోని కాకర్లవారిపల్లి పైడి సుబ్బరాయుడు నాయుడు కుమారుని వివాహము రైల్వే కోడూరు పట్టణంలోని లక్ష్మీనరసింహ కళ్యాణమండపం నందు హాజరై అశోక్ కుమార్ చౌదరి / రేష్మ చౌదరి నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడు తో పాటు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు , కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ , మాజీ తానా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేమన సతీష్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు మరియు వివిధ రాజకీయ పార్టీ నేతలు అదేవిధంగా పెద్ద ఎత్తున బంధుమిత్రులు పాల్గొనడం జరిగినది.

# పారిశుధ్య కార్మికులకు 12వ పిఆర్సిని అమలు చేయాలి

### కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి - ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేసి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కన్వీనర్,కో-కన్వీనర్ షేక్ ముబారక్,నెలపాటి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫల మయ్యాయిని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు వ్యవహ రిస్తున్న తీరును ఎండగట్టారు. పర్మనెంట్ కార్మికులకు పెండింగులో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి జిపిఎస్ విధానాన్ని తీసుకొస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం మాట నిల బెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మస్తాన్,చలపతి నాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమలప్పలు మాట్లాడుతూ మదనపల్లిలో రోజురోజుకీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల శాతాన్ని పెంచి ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై పడుతున్న అధిక భారాన్ని తగ్గించాలని కోరారు. పెండింగులో ఉన్న ఈపీఎఫ్ సమస్యలను పరిష్కారం చేసి,చనిపోయిన కార్మికుల బెనిపిట్స్ ని వారి కుటుంబాలకు అందేవిధంగా చర్యలు తీసు కోవాలన్నారు. కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని,లేనిపక్షంలో భవిష్యత్తు పోరా టాలు తప్పవనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు దేవా,పుంగ నూరు శ్రీనివాసులు,వాసు,సాంబశివ నాయక్, ఇంద్రాణి, జానకి,సంజీవయ్య,యూనియన్ నాయకులు శంకర,ప్రసాద్ నాయక్,చంద్ర, నాగరాజు, నరసింహులు, ఓ.నరసింహులు, భాగ్యలక్ష్మి, మల్లీశ్వరి, ఉమారాణి, కార్మికులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట ఎన్నికల ప్రచారంలో కెసిఆర్



**ములకలచెరువు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఒంటిమిట్ట జడ్పిటిసి టిడిపి అభ్యర్థి విజయానికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. శనివారం జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఏడాది కూటమిపాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ భావితరాల భవిష్యత్తు కోసం కూటమి టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ముమ్మరంగా పర్యటిస్తున్నారు. ఆయన వెంట తంబళ్లపల్లె నియోజకవర్గం నాయకులు కెవి రమణ, మాజీ సర్పంచులు మస్తాన్ రెడ్డి, సురేష్, తరుగు శివారెడ్డి, రమణప్ప, రాజేష్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# చేనేత రంగం అద్వితీయమైన ప్రగతి సాధించాలి

### - వైకాపా చేనేత విభాగం నాయకులు అనంత మునిశేఖర్ ఆకాంక్ష - నేతన్నలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నెరవేర్చాలి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చేనేత రంగం గణనీయమైన అభివృద్ధి సాధించాలని అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లికి చెందిన వైకాపా చేనేత విభాగం నాయకులు అనంత మునిశేఖర్ ఆకాంక్షించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అనంత మునిశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో చేనేత రంగ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏటా రూ.24 వేలు జమ చేయడం జరిగిందని,అదేవిధంగా పట్టు రాయితీ, తొగట కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేసి చేనేతలకు అండగా నిలవడం జరిగిందన్నారు. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారని,అయితే ఇంత వరకు చేనేత కార్మికులకు ఎటువంటి పథకాలు అమలు చేయలేదన్నారు. ముఖ్యంగా చేనేత రంగాన్ని జీఎస్టి నుండి మినహాయిస్తామని, చేతి మగ్గాలకు 200,మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,అర్హులైన చేనేత కార్మికులకు రెండు నుండి మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి,మగ్గాలు ఏర్పాటుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఏడాది పూర్తయిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని,కావున వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా చేనేత కార్మికులకు ఉచిత వైద్యం,భీమా సౌకర్యం కల్పించాలని,వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పట్టుచీరల ఉత్పత్తి చాలావరకు పెరిగిందని,అయితే అందుకు తగ్గ డిమాండ్ లేని కారణంగా చీరల విక్రయాలు సక్రమంగా జరగలేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆప్కో సంస్థ ద్వారా పట్టు చీరలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలనన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన తొగట కార్పొరేషన్ పునరుద్ధరించి చేనేత కార్మికు



లకు విరివిగా రుణాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత కార్మికులలో ఎంతో ప్రతిభదాగిఉందని,వారిని అన్నివిధాలా ప్రోత్సహిస్తే చేనేతరంగంమహర్దశను సంతరించుకుం టుందని ఆయన స్పష్టం చేశారు. ఇకపోతే నీరుగట్టువారి పల్లి పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తే ఈ ప్రాంతం వ్యాపార పరంగా మరింత అభివృద్ధి సాధిస్తుందనిఆయనధీమావ్యక్తం చేశారు. దేశంలోనే వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగమైన చేనేత రంగం అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని ఆయన వెల్లడించారు.

## భారీ వర్షానికి నేల కూలిన మహావృక్షం...

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె మండలం కొటాల వద్ద శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులు భారీ వర్షానికి ఓ మహా వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలింది. తంబళ్లపల్లె-పెద్దమండెం ప్రధాన రహదారిలో చెట్టు నేల కోరడంతో రాకపోకలుస్తంభించిపోయాయి. తంబళ్లపల్లెనుండినిత్యంవందలాది వాహనాలు పెద్దమండెంతిరుగుతాయి. చెట్టు కూలడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్రఇబ్బందులుఎదుర్కొన్నారు. విషయంతెలుసుకున్నకొటాలసర్పంచ్ వాసుదేవ రెడ్డి సంబంధిత రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేశారు.



# పేరు గొప్ప ఊరు దిబ్బ

○ బూత్ బంగ్లా లా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ○ కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన కార్యాలయం ఎప్పుడూ మూత ○ బూత్ బంగ్లాల దర్శనమిచ్చే భవనం



**చిట్వేల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాలు అంటే ఎందుకు అంత చిన్న చూపు. ప్రభుత్వం ఎటువంటి కార్యాలయం నిర్మించాలన్న ఆ నిధులు ఎవరివి ప్రజల నిధులను మరిచినట్లున్నారు. ప్రభుత్వ అధికారులు ఏంటి ఇలా అంటున్నారు అనుకుంటున్నారా ఇక్కడ అదే విధంగా ఉంటుంది అది ఎక్కడ అనుకుంటున్నారా చిట్వేలి నడిబొడ్డున కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం భవనం వైభవంగా ప్రారంభించారు. అలనాడు ఇప్పుడు చూస్తే అది ఒక బూత్ బంగ్లాల తయారయింది. ఆలనా పాలనా చూసే అధికారులు అక్కడ ఉండరు ముళ్ళపదలతో విషపూరిత పాములతో దర్శనమిస్తూ భవనం కనపడుతుంది. ఏనాడూ ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడ సిబ్బంది ఉన్నారా విధులు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీసే అధికారే లేరని ఇక్కడి వినియోగదారులు నోరు విల్లబుచ్చుకుంటున్నారు. బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్ కొనాలన్న రాజంపేటకు వెళ్లాలి లేకపోతే కోడూరు కు వెళ్లాలి ఏదైనా బిఎస్ఎన్ఎల్ సమస్య తలెత్తినప్పుడు ఎటు వెళ్లినా 30 కిలోమీటర్లు వెళ్లాలి ఇవన్నీ వారికి పట్టవా ప్రభుత్వ కార్యాలయం అంటే ఎందుకంత చిన్నచూపుని ప్రజలే ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నెట్వర్క్ బాగుంటుందని మొదటిలో తీసుకున్న బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్ వినియోగదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కసారి కరెంటు కట్ అయింది అంటే చాలు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కూడా కట్ అయిపోతుంది. జనరేటర్ లేదు సిబ్బంది లేరు ఇంకెందుకు ఈ భవనం కట్టారో తెలియదు ప్రజాధనం వినియోగించి ఈ భవనాన్ని నిర్మించారు. ఆలనా పాలన లేక కోట్లాది రూపాయల పరికరాలు కూడా తుప్పుపట్టాయి అన్నది సమాచారం. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్దకు వెళితే తాళం వేసే ఉంటారు. వెళ్లినవారు గేటు బయట నుంచి చూస్తే ఇది కార్యాలయం బూత్ బంగ్లా నా అనిపించేలా అక్కడ దర్శనమిస్తూ ఉంటాయి. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పై పలు విమర్శలు గుప్పమంటున్నాయి. వినియోగదారులకు అందని సేవలు ఎవరు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రవేట్ నెట్వర్క్ ఉన్న సేవలు బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వానిది కదా దీనికి ఎందుకు ఉండవు సేవలని నిలదీసే పరిస్థితి ప్రజల్లో ఏర్పడింది. బిఎస్ఎన్ఎల్ సంబంధించిన ఏ సమస్య ఉన్న ఎటు వెళ్లాలన్న దూరాన్ని పట్టి వెళ్లాల్సి వస్తుందని అదనంగా ఖర్చులు పడుతున్నాయనివినియోగదారులు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులు చొరవచూపి బిఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందుబాటులో ఉండేలా అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేసి బూత్ బంగ్లాగా కనపడుతున్న కార్యాలయాన్ని బాగుపరచాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.



# కూటమి అభ్యర్ధిని గెలిపించండి

అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం - రాష్ట్ర రవాణా,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం జడ్పీటిసి ఉప ఎన్నికల్లో భాగంగా రాచగూడ పల్లె గ్రామపంచాయతీ కుడములూరు గ్రామానికి ఇంటింటికి ప్రచారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు బ్రహ్మం చౌదరి, ముస్తఫా, భాష, ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు బాణాసంచాలు కాలుస్తూ పూలమా లతో సాల్వాలతో సత్కరించి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు అనంతరం మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి,మాట్లాడుతూ శనివారం ఉదయం కుడమలూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామస్తులను ఈనెల 12వ తేదీ జరగబోవు ఉప ఎన్నికల్లో కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది, అనంతరం స్థానిక నాయకుడు రమణ మంత్రి దృష్టికి పలు సమస్యలు తెలపడంతో ఎలక్షన్ అనంతరం వాటిని నెరవేరుస్తామని చెప్పడం జరిగింది ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి తెలుగుదేశం అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరడమైనది అనంతరం సీతాపురం గ్రామంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు



చమర్తి జగన్మోహన్ రాజు పర్యటించి సీతాపురం గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ పర్యటించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల ఎంపిపి ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మహేష్ రాజు, రాష్ట్ర టిడిపి నాయకులు, ఎంవి రమణ , పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, కుడమలురు రమణ, చెన్నయ్య, సురేష్ రాజు, జగన్మోహన్ రాజు, శ్రీనివాసరాజు, సుధాకర్ రాజు, అబ్జర్వర్, రమేష్ బాబు, జ్యోతి, రాజశేఖర్, శివశంకర్, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.





## రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి

– షాదీ మహల్ దగ్గర పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పెద్దతిప్పసముద్రం రోడ్డులోని షాదీమహల్ దగ్గర సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీంతో ద్విచక్ర వాహనాలు మరియు ప్రజలు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పూర్తిగా గుంతల మయంగా మారింది.మరీ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలు బారిన పడ్డారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో రోడ్డు మరింత దెబ్బతిన్నాయి.ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.గత ప్రభుత్వంలో రోడ్లు వేయలేదని ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పలురోడ్లు దెబ్బతిన్నాయని విన్నవించుకుంటున్నా కనీసం మరమ్మతులను కూటమి ప్రభుత్వం చేపట్టిలేదని పలువురు ప్రజలు వాపోతున్నారు.అలాగే పట్టణంలోని రంగసముద్రం రోడ్డులోని ప్రభుత్వ పశువులు ఆసుపత్రికి సమీపంలో ఆర్ అండ్‌బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది.ఈ విషయంపై ఆర్ అండ్ బి నియోజవర్గం వర్క్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్పని వివరణ కోరగా ఈ రెండు రోడ్లు మరికొన్ని గుర్తించి రోడ్లు నిర్మించేందుకు ఉన్నతాధికారులకు ప్రపోజల్ పంపించామని కనీసం మరమ్మతులు చేయడానికి అనుమతులు రావాలని,వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని వర్క్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప తెలిపారు.

